ప్రజాశక్తి
బుధవారం 10 ఏప్రిల్ 2024 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మద్యం.. మనీ హవా..!

- ఎన్నికల వేళ రాజకీయ నేతలు గిలగిల..
- ప్రతి రోజూ లక్షల్లో ఖర్చులు..
- ఎన్నికల సంఘం నిఘా..

రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్పి అరీఫ్ హాఫీజ్

రాజకీయాలంటేనే నేతలు భయపడిపోతున్నారు. ప్రస్తుత ఎన్నికలు ఖరీదయ్యాయి. కోట్ల రూపాయలు ఖర్చు కళ్లముందు కనిపిస్తుండడంతో వైసిపి, టిడిపి నేతలు గగ్గోలు పెడుతున్నారు. అధినేతలను ఒప్పించి టికెట్ తెచ్చుకోవడం ఒకటైతే పోలింగ్ వరకు ఖర్చు మరోలా కనిపిస్తోంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న వేళ జిల్లాలో నాలుగో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అప్పటి వరకు ప్రచారం, భోజనాలు, నగదు పంపిణీ, తాయిలాలు, రవాణ ఖర్చులతో ప్రతి అభ్యర్థికీ రోజూ లక్షలు ఖర్చు చేయాల్సి రావడంతో ఎందుకు టికెట్ తెచ్చుకున్నామా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నగదు కూడా పెద్ద మొత్తంలో చేతులు మారుతుండడంతో ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. మరో వైపు ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టింది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల వేళ మద్యం, మనీ కీలకంగా మారాయి. ఇసి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ రాజకీయ పార్టీలు కలవర పడుతున్నాయి. వైసిపి, టిడిపి తమ అభ్యర్థులను ప్రకటించాయి. రియల్ ఎస్టేట్, వ్యాపారాల్లో తలపండిన నేతలను ఇక్కడ నుంచి పోటీకి దింపుతున్నారు. టికెట్ తెచ్చు కోవడంలోనూ ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులకే ఇచ్చారనే ప్రచారం సాగుతోంది మే 13న పోలింగ్ తేదీ ఉండడం, రెండు నెలలు సమయం ఉండడంతో అన్ని రాజకీయ పార్టీల నేపథ్యంలో లబోదిబో అంటున్నారు. వేసవి కాలం కావడంతో ప్రస్తుతం 40 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అభ్యర్థుల ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ వందలాది మంది ప్రజలను తమతోపాటు తిప్పుకుంటున్నారు. ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు, రవాణా ఖర్చులు, రోజు వారీ ఖర్చులు కలిపి ప్రతి ఒక్క అభ్యర్థికీ ప్రతి రోజూ లక్షల్లో ఖర్చు చేయాల్సి రావడంతో నిరుత్సాహ పడిపోతున్నారు. ఒకరిని చూసి మరొకరు కొత్త రకాల ప్రచార వ్యూహ్యాలు రచిస్తున్నారు. జెసిబిలతో భారీ గజమాలు వేయడం, భారీగా బాణా సంచకాల్చడం, భారీగా భోజన ఏర్పాట్లు చేయడంతో ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటున్నాయి. పోలింగ్ వరకు ఒక బడ్జెట్ సరిపోతుందని భావించిన అభ్యర్థులు పెరిగిన పోలింగ్ సమయంలో గగ్గోలు పెడుతున్నారు. భారీగా వ్యయం పెరగడం తమకు తలక మించిన భారమని, ఎందుకు పోటీచేస్తున్నామా అనే స్థాయికి చేరుకున్నారు...

మద్యం, మనీ హల్‌చల్..!

సార్వత్రిక ఎన్నికల వేళ మద్యం, మనీ హల్ చల్ చేస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారుల సాధారణ తనిఖీల్లో రూ.1.90 కోట్ల విలువైన మద్యం, నగదు, బంగారం పట్టుకున్నారు. ప్రతి రోజూ భారీ మొత్తంలో మద్యం అమ్మకాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ప్రతి రోజూ రూ.3 కోట్లు మద్యం అమ్మకాలు జరిగేవి. ఇప్పుడు అదనంగా మరో కోటి రూపాయల వరకు వ్యాపారాలు పెరిగాయని సమాచారం. ఉదయం, సాయంత్రం తేడా లేకుండా నెల్లూరు నగరంతోపాటు, అన్ని ప్రాంతాల్లో బార్లు, మద్యం షాపులు కిటకిటలాడుతున్నాయి. ప్రతి రోజూ ఏదొక చోట వైసిపి, టిడిపి అభ్యర్థుల ప్రచారం జరుగుతుండడంతో మద్యం షాపులు

▶ 2లో

ప్రచారం చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ఇండియా ఫోరమ్ బలపరిచిన

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి..

6వ డివిజన్‌లో విస్తృత పచారం

ప్రజాశక్తి -నెల్లూరు : రాజకీయ లబ్ధికోసమే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతుందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి ఈ విధానాలను వ్యతిరేకించకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని, ఈ చర్యలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటున్న ఇండియా కూటమి బలపరిచిన తనకు ఓట్లువేసి గెలిపించాలని నెల్లూరు నగర నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నగర నియోజకవర్గంలోని 6వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు స్వార్థపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టేవిధంగా వాగ్దానాలు చేసి అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరం వాటిని విస్మరించి వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ కాలం గడిపేసున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్ర విభజన సమయంలో హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభించిందన్నారు. వైసిపి అధికారం కట్టబెడితే కేంద్రం మెడలు వంచి ఎపికి ప్రత్యేక హోదా తెస్తామనిఅధికారంలోకి వచ్చిన అనంతరం ఆ మాటను విస్మరించారన్నారు.నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఏడాది జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామని నమ్మబలికి ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేస్తామని చెప్పి

▶ 2లో

నేడు సిపిఎం అభ్యర్థి పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు సిపిఎం జిల్లా విస్తృత స్థాయి ప్లీనరీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు తెలిపారు. సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఈ ప్లీనరీ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నగర, రూరల్ కమిటీ సభ్యులు, పూర్తి కాలం సభ్యులు, మండల, పట్టణ కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల సభ్యులు, ప్రాక్షన్ కమిటీ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, విధిగా హాజరు కావాలని కోరారు.

బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు మానుకోండి..

▶ 3లో

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పూర్వపు కలెక్టర్ కె. రాజు

▶ 8లో

శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్

▶ 3లో

నగదు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టి అడ్డుకట్ట వేస్తున్నామని ఎస్పి కె. ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ ముమ్మరంగా జరుగుతుందన్నారు. జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. బుచ్చి ప్రాంతంలో ఎటువంటి ఆధారాలు లేకుండా రూ.2,70,000 తరలిస్తుండగా గుర్తించి నగదు చేసుకున్నామన్నారు వేదాయపాలెం పరిధిలో 15, కొడవలూరు -36, కావలి 1 టౌన్ -20, కావలి రూరల్ -20, జలదంకి -12, చేజర్ల -22, మర్రిపాడు -15, కలువాయి -34, సైదాపురం-10, వి.వి. పాలెం-12, ఎస్ఈబి-123 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చుని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఉగాది పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక టౌన్ హాలు ప్రాంగణంలోని రీడింగ్ రూమ్‌లో నెల్లూరు జిల్లా రచయితల సంఘం సౌజన్యంతో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది ఉగాది పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమం నెరసం అధ్యక్షులు అనుముల జయప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా నారాయణ డెంటల్ కాలేజీ డీన్ డా.శివకుమార్, హెచ్.ఓ.డి డా.కన్నన్ లు హాజరై పురస్కారాన్ని అందజేశారు. వేణుగోపాల్ మాట్లాడుతూ రచయితలకు, కవులకు, సమాజ సేవకులకు ప్రతి సంవత్సరం నెల్లూరు జిల్లా రచయితల సంఘం వారు ఉగాది పుర స్కారాలు అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు.

రచయితను సన్మానిస్తున్న దృశ్యం

ఇండియా ఫోరమ్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన తరువాత ఓల్డు పెన్షన్ విధానం అమలు చేయడం సాధ్యం కాదని మాట మార్చివేశారన్నారు. అంగన్‌వాడీలకు, ఆశాలకు కనీస వేతనం అమలు చేస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు. ఈ సమస్యలన్నింటిపై సిపిఎం అలుపెరగని పోరాటం చేసిన సందర్భాలు గుర్తు చేశారు. ప్రజా సమస్యలు చట్ట సభల్లో ప్రస్తావించి పరిష్కారం తీసుకురావాలంటే ప్రశ్నించే నాయకుడిని ఈ ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ మతతత్వ పార్టీలను ఎదుర్కొనేందుకు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయన్నారు. నగర నియోజకవర్గం 6వ డివిజన్ ప్రాంతంలోని శెట్టిగుంట రోడ్డు, వైటీ నాయుడు వీధి, అహ్మద్‌నగర్, పత్తిపాటి వెంకయ్య వీధి, సర్వే పల్లి కాలువ కట్ట ప్రాంతాల్లో అనేక మంది నిరుపేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు నిర్వహణ పేరుతో నిరుపేదల ఇళ్లను ప్రభుత్వం తొలగించే చర్యలు చేపట్టిందని, నిజానికి ఈ ప్రాంత ప్రజలందరికి పునరావాసం కల్పించి తరువాత ఇళ్లను కూల్చివేయాల్సి ఉందన్నారు. అందుకు విరుద్ధంగా అర్ధరాత్రి సమయంలో భారీ వాహ నాలను తీసుకొచ్చి నివాసాలను కూల్చివేసేందుకు ప్రయత్నం చేసిందన్నారు. ఆ సమయంలో నిరుపేదలకు అండగా సిపిఎం నిలిచిందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల, నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు, ఉద్యమాలు చేస్తు అండగా నిలుస్తున్న పార్టీ సిపిఎం అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తున్న పార్టీని ఆదరించాలని, సిపిఎం పార్టీ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. మహిళా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో నివాసం ఉండేది నిరుపేదలని, వీరి నివాసాలకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయాలని, రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించాలని సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్స్, మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తు వారికి మద్దతుగా నిలిచేది సిపిఎం ఒక్కటే అన్నారు. ప్రజా సమస్యలపై చట్ట సభల్లో గళం విప్పి మాట్లాడేందుకు ఒక ప్రతినిధి అవసరమని, ఇది గుర్తించి రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు జి.నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు బి.పి.నరసింహ, స్థానిక సిపిఎం శాఖ సభ్యులు ఏమేలు ,చెంగయ్య,మన్సూరు బాషా, నాగయ్య ఉన్నారు.

మద్యం.. మనీ హవా..!

మొదటి పేజీ తరువాయి

అదనంగా తెచ్చుకుంటున్నారు. రాజకీయ పార్టీలు సైతం మద్యం సరఫరా భారీగా పెంచాయి. మరో వైపు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు దిగుమతి అవుతున్నాయని సమాచారం రావడంతో పోలీసులు నిఘా పెంచారు. నూతనంగా వచ్చిన ఎస్పి అరీఫ్ హఫీజ్ నేరుగా రంగంలోకి దిగారు. జిల్లా వ్యాపితంగా సరిహద్దుల్లో 15 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇవి కాకుండా అనుమానం వచ్చిన చోట నేరుగా ఎస్పి వెళ్లడంతో కొంత అక్రమాలు అరికట్టినట్లు సమాచారం. మంగళవారం ఒక్క రోజు రూ.2.70 కోట్లు నగదు, 319 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రజల వద్ద రూ. 50 వేలకు మించి నగదు ఉండవద్దని, ఒక వేళ ఉంటే అందుకు లెక్కలుం డాలని పోలీసులు చెబుతున్నారు. పోలీసుల కళ్లుగప్పి జరగాల్సినవి జరిగిపో తున్నాయి.పోలింగ్ సమయానికి డబు, మద్యం కీలకం కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం కరేడు గ్రామ మేజరు పంచా యతీకి చెందిన మర్రిచెట్టు సంఘం గ్రామస్తులు వైసిపిలో చేరారు. గత రాత్రి ప్రచారం దాక వెళ్ళి వద్దాం రమ్మని చెప్పి టిడిపి గ్రామ నాయకులు ఒత్తిడి చేసి తీసుకుని వెళ్లి బలవంతంగా పార్టీ కండ వాలు కప్పారని వెసిపి నాయకులు తెలిపారు. తిరిగి వారిని బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీలోకి తిరిగి ఆహ్వానించారు. వైఎస్ఆర్సిపి నాయకులు చేవూరు కష్ణ చౌటూరి వెంకటరావు, చౌటూరి సాల్మన్, చేవూరు కోటేశ్వరమ్మ, ప్రసాదు షేక్ సంధాని కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ ముఠా వర్కర్స్ యూనియన్

కందుకూరు వైసిపి కార్యాలయంలో అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ని కలిసి తమ మద్దతు ఉంటుందని ఉలవపాడు లారీ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. చిడితోటి రామారావు,బండారు సుబ్బా రావు, గుంటక సూర్యనారాయణ యూనియన్ నాయకులు బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో పార్టీలో చేరారు. జే సి ఎస్ కోఆర్డినేటర్ వెలిచెర్ల ధనకోటి, ఎర్ర జొన్న మాధవరావు, చింతల రమేష్, ఎద్దు కొండయ్య, జంగాల రోశయ్య, దార్ల మాల్యాద్రి, వెలిచెర్ల వెంకయ్య, ఎర్ర జొన్న మాలకొండయ్య, కసుకుర్తి కిషోర్, గేరా ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

వలేటివారిపాలెం

మండలంలోని కొండసముద్రం గ్రామ అభివద్ధే లక్ష్యంగా పని చేయనున్నట్లు టిడిపి గ్రామ కమిటీ కన్వీనర్ ఘట్టమనేని సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం రాత్రి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటూరితో చర్చిస్తామని తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై ఇంటూరి ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని సుబ్బారావు గ్రామ స్తులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి నాయకులు నల్లమోతు రాంబాబు, ఉన్నం సురేష్, మన్నం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి కూటమి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆలయ ప్రాంగణంలోకి చేరుకున్న నేతలకు ఆలయ కమిటీ సభ్యులు, పలువురు నేతలు సాదర స్వాగతం పలికారు. ఇంటూరి నాగేశ్వరరావు , అక్కడ ఉన్న వారందరినీ పేరుపేరునా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పరిచయం చేశారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు టిడిపి నాయకుడు గుండవరపు నరశింహారావు ఇంకా పలువురు నాయకులు వారి వెంట ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

వేమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి తెలుగుదేశం పార్టీకి జై కొట్టింది. ఆ గ్రామవాసి, వైసిపి జిల్లా స్థాయి నాయకుడు కూనం బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70కి పైగా కుటుంబాలు వైసిపికి రాజీనామా చేసి నెల్లూరు పార్లమెంట్ టిడిపి కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరిపోయారు. గ్రామానికి చెందిన కూనం తాతిరెడ్డి, రాఘవరెడ్డి, ఆదిరెడ్డి, చేజర్ల సందీప్ రెడ్డి, తాడితోటి రవి, వెంకయ్య, నాగరాజు, ఏడుకొండలు, మోహన్, జాన్ పాల్, బల్లికూర వేణు, బాలకోటయ్య ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పు కున్నారు. కరేడు పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సుంకర చెంచురామిరెడ్డి, చీడితోటి సుబ్బారావు ఆధ్వర్యంలో కందుకూరు మండలం కోవూరు గ్రామానికి చెందిన దారుకుమల్లి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు వారు టిడిపిలో చేరారు. ఇంకా ఉలవపాడు ఆదిఆంధ్ర కాలనీ యువత రాయపాటి ప్రభాస్, పున్నెపల్లి చక్రపాణి, రావినూతల ప్రకాష్, రాయపాటి మహేష్, ఆత్మకూరు రాకేష్, రాయపాటి ప్రదీప్, పర్సు బాబు ఇంకా పలువురు పార్టీలో చేరారు. ఉలవపాడు పంచాయితీ కొల్లూరుపాడు ఎస్సీ కాలనీకి చెందిన దాసరి మురళీకష్ణ, రాములు, సుదర్శి శివ నారాయణ, దాసరి బాలయోగి, వెలిచెర్ల పరమేశ్వరరావు ఇంకా పలువురు నేతల సమక్షంలో పార్టీలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఇంటూరి నాగేశ్వరరావు వీరందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాన్, స్థానిక నాయకులు వెంకట్రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూదన్ ఉన్నారు.

టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి

లింగసముద్రం : లింగసముద్రం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వైసిపి సీనియర్ నాయకులు పూరిమిట్ల బాలకోటయ్య టిడిపిలో చేరారు .మంగళ ారం ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలోని బ్రహ్మానంద రెడ్డి ఇంటి వద్ద కార్యక్రమం జరిగింది. నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపి లో ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ బాలకోటయ్యకు తెలుగుదేశం కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కొరకు కషి చేస్తానని అన్నారు. వైసిపి నుంచి తిరిగి సొంతగూటికి రావడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు.



టిడిపిలో చేరిన లింగసముద్రం మాజీ ఎంపిపి బాలకోటయ్య

గుడ్లూరు : మండలంలోని వైసిపి నాయకులు దప్పలంపాడుకు చెందిన కందుకూరు మార్కెటింగ్ మాజీ చైర్మెన్ చెరుకూరి సూర్యనారాయణ , గుడ్లూరు మాజీ సర్పంచ్ పారా జనార్ధన, గుండ్లపాలెంకు చెందిన చౌటూరి చెంచయ్య, జనార్ధన టిడిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి ఏమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో మంగళవారం చేరారు. టిడిపిలో చేరిన వైసీపీ నాయకులకి తెలుగుదేశం కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం ఎన్నికల ప్రచారం కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు అధ్యక్షతన జరిగింది. కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు.

శిథిలావస్థలో పోలీసు క్వార్టర్స్..!

ప్రజాశక్తి-వెంకటాచలం

విధులు నిర్వహించే చోటనే నివాసాలు ఉండాలన్న నిబంధన మేరకు గతంలో పోలీసుల కోసం ప్రభుత్వం నివాసాలను లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసింది. వాటిని వినియోగించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. వెంకటాచలం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే పోలీసుల కోసం గతంలో ప్రభుత్వం సర్వేపల్లి రోడ్డు కూడలిలో 10 క్వార్టర్లను నిర్మించి ఇచ్చింది. కొత్తవి కావడంతో సిబ్బంది కొన్నేళ్లపాటు వాటిలో నివసించారు. కార్యక్రమంలో సిబ్బంది వాటిలో నివాసం ఉండకపోవడంతో అవి క్రమంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. అంతేకాకుండా స్థానికులు కొందరు ఇళ్ల కిటికీలను తలుపులను ఊడ తీసుకు వెళ్లారు.మరి కొందరైతే గూడుల్లో పేర్చిఉన్న నాపరాళ్లను కూడా ఊడదీసుకుని వెళ్లారు.దీంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ముళ్ల చెట్లు పెరిగి అడవిలా మారింది. క్వార్టర్లకు మరమ్మతులు చేయించి నీటి కల్పించగలిగితే సిబ్బంది నివాసాలు ఉండే అవకాశం ఉంది.అంతేకాకుండా గ్రామంలో పోలీస్ శాఖకు మరిన్ని స్థలాలు ఉన్నాయి. కాబట్టి పోలీసు ఉన్నతాధికారులు ఈ స్థలాల పట్ల శ్రద్ధ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్ నాయకులు కాలేషా, చెరువుపల్లి వెంకట కృష్ణా రెడ్డి రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. జూన్‌లోనే 4000 పింఛన్ ఇంటింటికి పంపిస్తా మన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి యువతకు భరోసా కల్పిస్తామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేస్తుంద న్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్, మల్లిబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కృష్ణా రెడ్డి, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఇడిమేపల్లి, ఎర్రగుంట, వెంకటాచలం, దొడ్డ రాజుపాలెం, వడ్డీ పాలెం గ్రామాలలో సిఐ అంకమ్మరావు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ భద్రత బలగాలు కవాతు నిర్వహించారు.

సిఐ అంకమ్మరావు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు జరగాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట, తదితర ప్రాంతాలు పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతాల్లో ప్రజలు వెళ్లాలంటే ముక్కులు మూసుకొని వెళ్లాల్సి ఉంది. సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

అదే విధంగా కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉంది. వీటి బారి నుంచి రక్షించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

కనిపించని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు నాడు టీడీపీ ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటుచేసి మహిళల అభ్యున్నతికి పాటుపడిందని, నేడు చికెన్ పకోడీ సెంటర్‌గా మార్చిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆయన నెల్లూరు నగరం 42 డివిజన్లో మంగళవారం పర్యటించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ విలేకరులతో మాట్లాడుతూ 2019లో జరిగిన రొట్టెల పండుగకి సుమారు 20 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారన్నారు. ఆ సమయంలోనే ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడుకి రొట్టెల పండుగకు తీసుకురావడం జరిగిందని తెలిపారు.అప్పటికప్పుడే దర్గా అభివృద్ధికి మరో రూ.20 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.మా ముస్లిం నిరుపేదలందరూ వివాహాలు, శు భకార్యాలు చేసుకునేందుకు షాదీమంజిల్ కావాలి...ఫంక్షన్ హాల్ కావాలని...అబ్దుల్ అజీజ్ అడగడం జరిగిందన్నారు. అప్పటికప్పుడే రూ. 8 కోట్ల రూపాయలు మంజూరు చేసి...షాదీ మంజిల్ కి శ్రీకారం చుట్టామన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే షాదీ మంజిల్ ఎంతో అద్భుతంగా నిర్మించారని...దానిని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రూ. 2 కోట్లతో మహిళల కోసం గోషా హాస్పిటల్ ను కూడా ఏర్పాటు చేశానని...ఇలా నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. నిరుపేదలకి రూ. 5లకే కడుపు నిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను టీడీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. వాటిని కూడా జగన్ ప్రభుత్వం మూసేసి నిరుపేదల కడుపు కొట్టిందన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో జంషీద్ ఆటో వర్క్స్ నిర్వాహకుడు, మోటార్ బైక్ మెకానిక్ జంషీద్ ఇటీవల మృతి చెందారు. దీంతో జంషీద్ కుటుంబాన్ని మంగళవారం టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు పరామర్శించారు. మృతుడు జంషీద్ రెండవ కుమార్తె వివాహం నిశ్చయం అయి ఉండడంతో ఆ కుటుంబానికి యూనియన్ తరపున రూ.25 వేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ మోటార్ బైక్ యూనియన్ తరపున అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉన్నట్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బదురుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నజీర్ ఖాన్, నెల్లూరు నగర కార్యదర్శి మునీర్ బాషా, రూరల్ కార్యదర్శి జమీర్, ప్రచార కార్యదర్శులు మహబూబ్ బాషా, ఖాదర్ బాషా, శ్రీనివాసులు, సమీర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు మానుకోండి

ప్రజాశక్తి-విడవలూరు

బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారులైన నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డి, రాజేంద్రరెడ్డిలు మానుకో వాలని వారి పెదనాన్న కుమారుడు నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు లోని కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1993 ఆ తర్వాత జరిగిన పలు ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషిచేశామన్నారు. ఇటీవల కాలంలో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో నల్లపరెడ్డి సోదరులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం తనను ఎంతో కలిచివేసిం దన్నారు. సోమవారం ఈ సోదరులు ఇద్దరు కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడిన మాటలను బహిరంగ పరచి బ్లాక్ మెయిలింగ్ ధోరణికి దిగజారి, ఫిల్ఫ్యాక్టెల కన్నా హీనంగా దిగజారిపోయారన్నారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాల వల్ల నల్లపరెడ్డి కుటుం బ పరువు బజారున పడింద న్నారు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి కుక్కమూతి పిందెలుగా వీరిరువురు పుట్టా రన్నారు. సోమవారం ఇనమడుగులో జరిగిన విపిఆర్ దంపతుల ర్యాలీ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నా రన్నారు. ప్రజల్లో విపిఆర్ దంపతులకు వస్తున్న ఇమేజ్‌ను తట్టుకోలేక వారిపై దిగజారుడు మాటి విమర్శలు చేయడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అదేవిధంగా నిన్న జరిగిన ప్రెస్‌మీట్‌లో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని నడమంత్రపు సిరి అని ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యానించడం మంచి పద్ధతి కాదన్నారు. వీపీఆర్ తండ్రి 1970 సంవత్స రానికి ముందే పెద్ద మైకా వ్యాపారస్తుడు అన్నారు. ప్రస్తుతం రాజేంద్రరెడ్డి పిక్ పాకెట్ కన్నా హీనంగా తయారై వెన్నుపోటు కంటే బ్లాక్ మెయిలింగ్ చేయడమనేది దారుణమని వారికి తెలియదా అని అన్నారు. ఇటువంటి నీచరాజకీయాలకు పాల్పడడంతో పైలోకంలో ఉన్న పెద్దల ఆత్మ ఘోషిస్తుందన్నారు. ప్రజలు కూడా నల్లపరెడ్డిను కాకుండా బ్లాక్ మెయిలింగ్ చేసే ఇటువంటి సోదరులతో పేరు పెట్టి విమర్శలు చేయాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఇటువంటి పనికి మాలిన దిగజారుడు రాజకీయాలకు నల్లపరెడ్డి సోదరులైన వీరిరువురు ఫుల్‌స్టాప్ పెట్టాలని హితవు పలికారు.

మాట్లాడుతున్న నల్లపురెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-బిట్రగుంట

రోజురోజుకు తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నాయకులు చేరుతుం డటంతో టీడీపీ బలం పుంజుకుంటుంది. బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు అడప ప్రసాద్, జొన్నలగడ్డ కోటేశ్వరరావులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నేతలు అడపా ప్రసాద్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు టీడీపీలో చేరారు. వీరికి కావలి టీడీపీ ,జనసేన ,బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. బోగోలు మండలంలో రోజు రోజుకు వైసీపీ దయనీయ స్థితికి చేరుతుండటంతో వైసీపీ నాయకులకు నిద్ర లేకుండా పోతుందన్నారు.

CHANGE OF NAME

I, SYED KHAYOOM (Old Name), Resident of 20/4/129, Opp: Labur Beedi, Khuddus Nagar, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SYED KHAYOOM JANI** (New Name) S/o.SYED NOOR SAHEB.

మూగ జీవాలకు మేత కరువు..

- వేధిస్తున్న గ్రాసం కొరత
- ఇబ్బందులు పడుతున్న పశు పోషణ పెంపకందారులు
- ఆహారం లేక అల్లాడుతున్న మూగ జీవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మూగ జీవాలకు మేత కరవై పోతుంది. మండలంలో పశుగ్రాసం కొరత ఏర్పడడంతో ఆహారం లేక మూగ జీవాలు అల్లాడిపోతున్నాయి. వీటికి తగ్గట్టు ఎండలు మండి పోతుండడంతో పశుపోషణ పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు వ్యవసాయం తరువాత పశుపోషణ ప్రధాన జీవనాధారం. వర్షాలు కురిసినప్పటికీ రైతులు పంటలు పండించేందుకు మొగ్గు చూపడం లేదు. పెరిగిన ధరల కారణంగా సాగు చేయడం కష్టంగా ఈ తరుణంలో పశుపోషణ ముఖ్య జీవనాధారమైన ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడం రైతులు పంటలు పండించక పోవడం వల్ల బీడు భూములు దర్శనమిస్తున్నాయి.

గడచిన ఏళ్లలో మెండుగా వర్షాలు పడుతుండడంతో గ్రామాలలో గొర్రెలు, మేకలు, పశువులు మందలుగా ఉండేవి. పాల దిగుబడితో పాటు పశువుల పేడతో ఎరువులు లేకుండా పొలాలు సాగులో ఉండేవి. నిత్యం పశువులతో కళకళలాడే గ్రామాలు వర్షాలు పడక పోవడం పంటలు సాగు కాకపోవడంతో పశుగ్రాసం కరువై పశువులను కబేళాలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత

పక్క గ్రామాలకు వలస వెలుతున్న గొర్రెలు

ఆరు మాసాల క్రితం భారీ వర్షాలు కురిసినప్పటికీ పశువులకు మేత దొరకడం లేదు.

మండలంలోని చెరువులు, కుంటల్లో నీరు సమృద్ధిగా ఉన్నా రైతులు వ్యవసాయంపై మొగ్గు చూపకపోవడం వల్ల పంట పొలాలు బీడు భూములుగా మారాయి. దాంతో పశు పోషణ కష్టంగా మారింది. దూరంగా వెళ్లి పొలాలు కలియ తిరిగినా పచ్చగడ్డి దొరకడం కష్టతరంగా మారింది. అడవులలో పనికి వెళ్లిన వారు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో అక్కడ పచ్చగా ఉన్న గడ్డి అగ్నికి ఆహుతి అవుతుంది. మరోపక్క ఎండుగడ్డి ధరలు భగ్గుమంటున్నాయి. పశువులకు సరైన మేత లేక పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు పాడి పశువులను తక్కువ ధరలకు కబేళాలకు అమ్ముకుంటున్నారు. దానిపై ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై పశుగ్రాసాన్ని అందజేయాలని పెంపకందారులు రైతులు కోరుతున్నారు. కొండలలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఉన్న బోధ కాలి బూడిద అవుతుంది. దాంతో ఎక్కడ పచ్చగడ్డి కనిపిస్తే గొర్రెల కాపరులు అక్క డకు వలసలు వెళ్తున్నారు.

మేత దొరకడం లేదు..

రైతు, కొండయ్య

వర్షాల్లేక పశుగ్రాసం కొరత వెంటాడుతోంది. అడవి ప్రాంతాలకు వెళ్లి పశువుల కోసం బోధ తెచ్చు కుంటున్నాను. కొండలకు నిప్పు పెడుతుండడంతో బోధ కూడా దొరకడం లేదు. పశుగ్రాసానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.

మేత ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లాల్సిందే..

గొర్రెల యజమాని, వెంకటసుబ్బయ్య

మాకు 60గొర్రెలు ఉన్నాయి. వేసవి కాలంలో మేత కరువైనందున ఎక్కడ మేత దొరుకుతుందో అక్కడికి సద్దిమూట ఎత్తుకొని వెళ్లాల్సిందే. కూలీల ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయం చేసిన ఖర్చులు కూడా రావడం లేదు. వ్యవసాయం వదిలేసి గొర్రెల కొనుగోలు చేసి కొండ ప్రాంతాలకు వెళ్లి మేపుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం అధికారులు స్పందించి సబ్సిడీ ధరలపై పశుగ్రాసం పంపిణీ చేయాలి.

కవాతు న్విహిస్తున్న కేంద్ర బలగాలు

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-సీతారామపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయని ఉదయగిరి సిఐ వి.గిరిబాబు తెలిపారు. మంగళవారం సీతారామపురం మండల కేంద్రంలో స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి కేంద్ర బలగాలతో అవగాహన కవాతును నిర్వహించారు. కేంద్ర బలగాల కవాతును స్థానికులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నమోదు చేయబడిన విధంగా సమస్యాత్మక ప్రాంతాలలో మరోసారి రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి గొడవలు అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ధైర్యంగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర బలగాలు సహకరిస్తారని, కాబట్టి ఎవరికి భయపడకుండా, ప్రలోభాలకు లొంగకుండా ప్రతిఒక్కరూ రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలలో మనోధైర్యాన్ని కల్పించడానికి ప్రతి గ్రామంలో కవాతును నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు కేంద్ర బలగాలు మొహరించాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పత్తిపాటి అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

పూజలు చేపడుతున్న పసుపులేటి దంపతులు

పోలేరమ్మ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్, సుగుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఉగాది రోజున ఇక్కడ అమ్మవారికి విశేష పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు అమ్మవారికి చద్ది సమర్పించారు. అమ్మవారి నామ స్మరణలతో ఆలయం మార్మోగింది. పసుపులేటి నివాసం నుంచి చద్ది కుండలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు పుష్కలంగా పండి నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద సిసి కెమెరాల పర్యవేక్షణలో ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి వాహనాలు తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నగదు, మద్యం తరలించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్‌ను మంగళవారం ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నెల్లూరులోని వారి నివాసంలో త్రైత సిద్ధాంత సభ్యులతో కలసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉగాది పర్వదినం సందర్భంగా త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.

డిపిఒను కలిసిన ఎపిఎన్‌జిజిఒ సభ్యులు

ప్రజాశక్తి-కలిగిరి : జిల్లా పంచాయతీ అధికారి ఎం.సుస్మిత రెడ్డిని మంగళవారం జిల్లా ఎపిన్‌జిజిఒస్ అధ్యక్షులు ఎం.పెంచల రావు, వారి కార్యవర్గం సభ్యులుతో మర్యాదపూర్వంగా కలిశారు. ఉద్యోగులు సర్వీస్, ఇతర సమస్యలు గురించి చర్చించారు. కార్యక్రమంలో వింజమూరు తాలూకా ఎపిన్‌జిజిఒస్ అధ్యక్షులు వెలుగోటి మధు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నాయకులకు ప్రాధాన్యత కల్పిస్తాం..

ప్రజాశక్తి - ఎఎస్‌పేట

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

జగన్న సంక్షేమ పాలన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ప్రతిపక్ష పార్టీలకు చెందినవారు వైసిపిలో చేరుతున్నారని, పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎఎస్‌పేట మండలం చౌటభీమవరం వైసిపి నాయకులు మాలేపాటి తిరుమలనాయుడు, కృష్ణయ్య నాయుడు, కృష్ణయ్య, మధు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దుర్గంపాటి రమణయ్య, గ్రామానికి చెందిన మరో 20 కుటుంబాలు వైసిపిలో చేరారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఎంఎల్ఎ మేకపాటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి విధి విధానాలు, ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమం, ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని, ఎన్నో ప్రభుత్వాలు చూసిన నాయకులే జగనన్న ఐదేళ్ల పాలనకు అభిమానులుగా మారుతున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సంక్షేమం అందజేయడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారు రాబోయే ఎన్నికల్లో శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఉదయగిరి


నాయకులతో కలిసి విక్టరీ చూపుతున్న కాకర్ల సురేష్

వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు అన్నపురెడ్డి మురళీధర్ రెడ్డి, అంకినపల్లి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం వైసిపికి భారీ షాక్ ఎదురైందని ఇక వైసిపి ఖాళీ కావడం ఖాయమని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో 'పల్లెపల్లెకు కాకర్ల' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశాన్ని గెలిపించాలని అభ్యర్థించారు. ముందుగా అభయాంజనేయ స్వామికి నల్లగొండపై వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన భోగిరెడ్డి సుబ్బరాయుడు, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వీరంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, జి.గంగయ్య, వీరంరెడ్డి చిన్న కృష్ణయ్య, వీరంరెడ్డి పెంచలమ్మ, అన్నపరెడ్డి గణేష్, అన్నపురెడ్డి రత్నారెడ్డిలకు పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అభాగ్యుల ఆశాజ్యోతి నిరంతర సేవకుడు కాకర్ల సురేష్ వెంట నడవాలనే టిడిపిలో చేరామని తెలిపారు. గ్రామ నాయకుల ఆధ్వర్యంలో గజమాలతో కాకర్ల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే గుండె మడగల గ్రామంలో పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టి కర్పూర హారతులతో బ్యాండ్ మేళం బాణసంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి తెలుగుదేశంకు ఓటు వేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. టిడిపి ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని ప్రార్థించారు. గుండె మడకల పంచాయతీలో కాకర్ల ప్రచారం ముగించారు. బుధవారం కలిగిరి మండలంలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వనిపెంట సుబ్బారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దంతులూరి వెంకటేశ్వరరావు, కోడూరు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, భయ్యపు రెడ్డి కేశవులు రెడ్డి, అంకినపల్లి శివ శంకర్ రెడ్డి, కే శ్రీనివాసులు నాయుడు, వేమూరి దొరస్వామి నాయుడు, కుంకు కొండయ్య నాయుడు, శ్రీహరి నాయుడు, గాలి నరసపనాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, దాట్ల కృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

చిన్నారులకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 40వ వార్డులో పిచ్చి కుక్క దాడిలో గాయపడ్డ చిన్నారులను కావలి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. మంతగళవారం 40వ వార్డు ఆచారి వీధిలోని ఇంతియాజ్ – ఆసిఫా కుటుంబాన్ని, వంశీ – దుర్గల కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత చిన్నారుల గాయాలను పరిశీలించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అధికారులు తగు చర్యలు తీసుకొని ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని జుర్రావారిపాలెంలో మంగళవారం టిడిపి మహిళా మణులు కాకర్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి వస్తే జరిగే అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఊస మాల్యాద్రి, జిర్రా పెద్ద వెంకటరెడ్డి, ఉసా మధు, కే కొండలరావు, ఎం రామయ్య, సాల్మన్ రాజు, ఎం సురేష్, స్వర్ణ కొండయ్య, నాయకులు పాల్గొన్నారు.

'ఉదయగిరి' ప్రజలను మరిచిపోను..

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గ ప్రజలను తన జీవితంలో మరిచిపోనని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చెంచురామయ్య నగర్‌లోని చెంచల బాబు అతిథి గృహంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ 12 సంవత్సరాలు ఉదయగిరి ప్రాంత ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా చంద్రబాబు తనకు ఉన్నత స్థానాన్ని కల్పించారన్నారు. ఢిల్లీలోని బిజెపి నాయకులతో ఉన్న పరిచయాలతో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో తాగు, సాగునీరుకి అధిక

మాట్లాడుతున్న బొల్లినేని వెంకటరామారావు

ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ ఆదేశాలే తమకు ముఖ్యమని తెలిపారు. అందరూ కలిసికట్టుగా తెలుగు దేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. మెట్ట ప్రాంత ప్రజల సమస్యలను టిడిపి అధినేత చంద్రబాబుకు వివరించామని రేపు అధికారం లోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ యేనని కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. అందరూ కలిసికట్టుగా టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్న మసీదులోని రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ ఇందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, బొజ్జ నరసింహులు, రాజా, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రజలు సహకరించాలని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. కావలి పట్టణంలోని 12వ వార్డులో మంగళవారం ఆయన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ పరిష్కార మార్గాలు చూపుతూ క్రిష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను తీరుస్తానని హామీనిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే 50 సంవత్సరాలు నిండిన వారికి రూ.4వేల పెన్షన్ ఇంటి వద్దనే ఇస్తామని తెలిపారు. అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన

మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

వివరించారు. వలంటీర్లను టిడిపి ప్రభుత్వం కొనసాగించడం జరుగుతుందన్నారు. కావలి ఎంఎల్ఎ తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలిని అభివృద్ధి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. కావలి ఎంఎల్ఎగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దుస్తులు వితరణ

ప్రజాశక్తి-కావలి

హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేద మహిళలకు చీరలు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సి.ఐ. రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ. రాజేష్ మాట్లాడుతూ జమాల్ వలి భార్య 'హబిబు న్నీసా' జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిరుపేదలకు దుస్తులు అందించడం ఎంతో మంచి కార్యక్రమమన్నారు. ప్రతిఒక్కరూ జమాల్ వలిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి నిరు పేదలకు సేవలందిస్తే బాగుంటుందన్నారు. హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా –సాయం చేసే చేతులు మిన్నా అని గత 4సంవత్సరాలుగా జమాల్ వలీ చేసే దాతృత్వం ఎనలేనిదన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పండుగ సందర్భంగా నిరు పేదలకు వస్త్రదానం అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ సలహాదారులు చేవూరి.ప్రబయ్య, షేక్.జమీర్, సయ్యద్.నౌషాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట నిఘా

- ఎస్ఇబి సిఐ శ్రీనివాసులుకు పలువురి ప్రశంసలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఎన్నికల నియమావళి రీత్యా సంఘ వ్యతిరేక కార్య కలాపాలపై ఇందుకూరుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పటిష్టమైన నిఘా ఉంచారు. ఈ మేరకు ఆయనకు మండలంలోని పలువురు ప్రశంసలు తెలియజేశారు. అక్రమ మద్యంతో పాటు ఇసుక మాఫియా, మాదకద్రవ్యాల సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచారు. జనవరి 21వ తేదీన ఇందుకూరుపేట ఎస్ఇబి సిఐగా శ్రీనివాసులు నీయమితమయ్యారు. గడిచిన కొంత కాలవ్యవధిలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు భారీ అక్రమ మద్యాన్ని, ఇసుక ట్రాక్టర్లను ఆయన సీజ్ చేశారు. సుమారు మద్యం బాటిళ్లు 1000కి పైగా, మాదకద్రవ్యాలు మూడు కేజీల వరకు, 8 ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇందుకూరుపేటతో పాటు టిపిగూడూరు, ముత్తుకూరు మండలాల్లో పటిష్టమైన నిఘా ఉంచినట్లు ఎసిఇబి సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల సమయంలో ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు

పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న దృశ్యం (ఫైల్)

పాల్పడిన వెంటనే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఆయన బాపట్లలోని మూడు మండలాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి అక్కడి ఉన్నత అధికారుల మన్ననలు పొందారు. స్టువర్టుపురం పరిసర ప్రాంతాల్లో నాటు సారా స్థావరాలను 90శాతం నియంత్రించారు. ఏదేమైనా సమర్థవంతమైన అధికారి ఇందుకూరుపేట ఎస్ఇబి సిఐగా నియమితులు కావడం అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తుంది.

బిసిలకు రక్షణగా 'జయహో బిసి'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిసిలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టిడిపి జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తోందనీ నెల్లూరు జిల్లా గౌడ కళ్ళు గీత కార్మికుల పారిశ్రామిక సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మారుబోయిన జనార్ధన్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నరసాపురం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి నాయుకులు వైసిపి ప్రభుత్వంలో బిసిలు ఎదుర్కొంటున్నా సమస్యలు ప్రస్తావించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనని, 34శాతం ఉన్న రిజరేషన్లను 24శాతానికి తగ్గించి జగన్‌రెడ్డి బిసిలకు అన్యాయం చేశారన్నారు. బిసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా ఒక్క

మాట్లాడుతున్న బిసి నాయకులు

రూపాయి నిధులు కూడా వెచ్చించలేదన్నారు. టిడిపి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి నాయూకులందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎంఎల్ఎగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యనిరహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, పి.ఎల్.రావు, బొద్దుకూరు సుధాకర్, బొద్దూకూరు సుదీర్, బట్టేపాటి సురేష్ నాయుడు, ఈదురు చెన్నయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరును మోడల్‌గా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో రానున్న ప్రభుత్వంలో ఆత్మకూరు మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పెద్దమసీదులో ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు పెద్దలు ఎంఎల్ఎ మేకపాటికి సాదర స్వాగతం పలికి ఆయనతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దువా కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా అల్లాహ్ దయచూపాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగునూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నామని, అంతేకాక పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు ముందస్తుగా ఈద్ ముబారక్ తెలియచేసుకుంటున్నామన్నారు. ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్‌లో పాలుపంచుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవుతారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలిచేలా పాలన సాగిస్తారన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

422మంది విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని రేవూరు, అనంతసాగరం, సోమశిల పరీక్ష కేంద్రాలలో శుక్రవారం జరిగిన పదవ తరగతి గణితం పరీక్షలకు 422 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఇఒలు ఎం.బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అనంతసాగరం పరీక్షా కేంద్రంలో 200 మంది, రేవూరు పరీక్ష కేంద్రంలో 142 మంది, సోమశిల పరీక్షా కేంద్రంలో 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. మండలంలో పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మర్చిపోయిన తెలుగు సాంప్రదాయాల ప్రత్యేకతను తెలియబరిచేందుకే వివేకానంద యూత్ ఆధ్వర్యంలో తెలుగు వస్త్రధారణతో గోప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి శివాలయం దేవస్థానం వరకు ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సాంప్రదాయాలను గుర్తు చేసుకునేందుకు వివేకానంద యూత్ గోమాతతో ప్రదర్శనగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆవుల భూపతి రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తెలుగు సాంప్రదాయాలు వచ్చే తరానికి గుర్తుండాలంటే ప్రతి ఉగాదిని అందరూ సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా వివేకానంద యూత్ వెనుకబడిన మెట్ట ప్రాంతంలో నిరుద్యోగం వలసల నివారణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనే కార్యక్రమాలు చేపట్టామని ఈ ఏడాది నుండి మరింతగా అభివృద్ధి చెందేందుకు ఒక నిర్ధిష్టమైన పద్ధతిలో నిరుద్యోగులను మహిళలను అభివృద్ధి చేసేందుకు నాలుగు పద్ధతిలో వారు ఎంచుకున్న వృత్తులలో వారికి నచ్చిన విధంగా శిక్షణ ఇచ్చి ప్రస్తుత టెక్నాలజీతో మరింతగా అభివృద్ధి చెందేందుకు వారికి తగిన ఆర్థిక సహాయం సంకూర్చేందుకు వివేకానంద యూత్ ముందుకు వచ్చిందని అలాగే అవసరం ఉన్న నియోజకవర్గాల్లో వివేకానంద యూత్ సొంతంగా ఎన్నికలకు పోటీ చేస్తామన్నారు. కార్యక్రమంలో అనేకమంది భక్తులు యువత నిరుద్యోగులు తెలుపు వస్త్రాలతో ఆకర్షణీయంగా నిలిచారు.

ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల, అనంతసాగరం, మంగుపల్లి, పలు గ్రామాల్లో ప్రజలు మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుడిగుంట గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. విద్యుత్ అలంకరణ భక్తుల్ని ఆకట్టుకున్నది. కార్యక్రమంలో కార్యనిర్వహకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిలలోని కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం ఉగాది వేడుకలు ఆలయ అర్చకులు శశికళాధర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ సంవత్సరం రాశుల గురించి భక్తులు ఆలయ అర్చకులు అడిగి తెలుసుకున్నారు.

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు..

- అవస్థల్లో ప్రయాణికులు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న

కనీస సౌకర్యాలు లేని మర్రిపాడు రోడ్డు

వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతున్నాయి గానీ దుకాణాలలో వస్తువులు కొనుగోలుకు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు, మద్రాస్‌కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరువ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనం లేదు. పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లిలో ఉన్న పంచముఖ శక్తి గణపతి ఆలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా మంగళవారం స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ పూజారి పాశర్లపూడి వెంకటేశ్వర్లు శర్మ విశేష పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. క్రోధినామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి సేవించారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం వినిపించారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

అభివృద్ధి ప్రదాత 'ఆనం'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పోటీ చేస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని 16, 17వ వార్డుల్లో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు ఇంటింటికి తిరిగి అందజేశారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంకటయ్య, టిడిపి నాయకులు ఖాజా మస్తాన్, మల్లికార్జున, సయ్యద్ ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడి పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ లో ప్రత్యేకంగా నిర్మించిన స్టాల్ ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఉగాది ప్రాముఖ్యతను భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు వారసత్వ సంపద, విద్యార్థులకు నేర్పించాల్సిన మన సనాతన ధర్మాలు దేశభక్తి, అపస్ ఉపాధ్యాయులకు తమ సంఘం బాధ్యతలు వివరించారు. కార్యక్రమంలో దాదాపు 1500 మందికి ఉగాది పచ్చడి పులిహోర అందజేసి అందరికీ శ్రీ క్రోధినామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. భారతీయులకు నిజమైన నూతన సంవత్సర ఉగాది జనవరి 1 అనేది క్యాలెండర్ మార్పు మాత్రమేనని తెలియజేశారు. కార్యక్రమంలో అపస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వి.శ్రీనివాసుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నరసింహారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, డివిజన్ కార్యదర్శి ఎం.పెంచలరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచల రెడ్డి, గౌరవ అధ్యక్షులు కె.పెంచల రెడ్డి, వెంగయ్య, కె.వెంకటేశ్వర్ల రెడ్డి, డి.వెంకరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలలో పోటెత్తిన ఉగాది సంబరాలు..

తెలుగువారి తొలి పండగ క్రోధి నామ సంవత్సర ఉగాదిని ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రత్యేక వేదిక పైకి కొలువుదిర్చి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. శ్రీదేవి, భూదేవి సమేత అలగనాథ స్వామి ఆలయంలో సుందరమ్మ కోదండ రామాలయంలో ఉగాది వేడుకలు నిర్వహించారు భక్తుల దర్శనం కోసం వేకవజామున నుంచే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవాలయాలలో పంచాంగ శ్రవణం అర్చకులు చదివి వినిపించారు . పలు రాశులకు క్రోధి నామ సంవత్సరంలో ఆదాయ, వ్యయాలు, మంచి, చెడుల ఫలితాలను అర్చకులను భక్తులు అడిగి తెలుసుకున్నారు. ఆయా ఆలయాల నిర్వాహకులు దర్శనం కోసం ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

పలువురికి కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

పరామర్శిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి

ఆరోగ్యం సరిగా లేక వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలువురు టిడిపి కుటుంబ సభ్యులను ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మంగళ వారం పరామర్శించారు. 19వ వార్డుకు చెందిన దావులూరి నరసమ్మ డాక్టర్ రామస్వామి హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించుకొని వైద్యం తీసుకుంటున్న నేపథ్యంలో క్రిష్ణారెడ్డి ఆమెను పరామర్శించారు. అలాగే కావలి పట్టణం 19వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ మస్తాన్ సతీమణి జెరీనా ఆరోగ్యం సరిగాలేక శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో కావ్య క్రిష్ణారెడ్డి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లను కోరారు.

కిస్తీపురంలో 'సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరు మండలం కిస్తీపురం గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్రను చేపట్టారు. మంగళవారం మేకపాటి చేపట్టిన విజయ సంకల్ప యాత్రకు గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది పండుగ రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఈ ప్రాంత గెలుపునకు నిదర్శనమని, ప్రతి ఇంటిలోని అక్కా చెల్లెమ్మలు అవ్వ తాతలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అందించిన ప్రతి సంక్షేమ పథకాలతో తమ కుటుంబాలు లబ్ధి పొందాయని, ఈసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి చెందాలన్నా ఉదయగిరి ప్రాంతం మరింతగా అభివృద్ధి పొందాలన్నా ఎంఎల్ఎగా తనను, ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

టిడిపిలో పలువురు చేరికలు

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కావలి

బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన సీనియర్ వైసిపి సీనియర్ నాయకులు అడప ప్రసాద్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపి నేతలు అడపా ప్రసాద్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు టిడిపిలో చేరారు. వీరికి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీనిచ్చారు. బోగోలు మండలంలో రోజురోజుకు వైసిపి దయనీతి స్థితికి చేరుతుండటంతో వైసిపి నాయకులకు నిద్ర లేకుండా పోతుందన్నారు. భారీ మెజారిటీ సాధిస్తామన్నారు.

36వ వార్డులో టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 36వ వార్డు నుండి పలువురు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి బూత్ కన్వీనర్ తాతా వెంకటేశ్వర్లుతో పాటు నలుగురు వలంటీర్లు, వైసిపి నేతలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తాతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాతా బాలకృష్ణ, తాతా చందు, తాతా ప్రవీణ్, చుండ్రు ఆనంద్ బాబు, తాటిబోయిన పెంచలయ్య, తాటిబోయిన అజయ్, చుండ్రు మౌనిక, తదితరులు టిడిపిలో చేరారు. వీరికి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోకల వినోద్ పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన చేతిపంపు

మరమ్మతులకు నోచని చేతి పంపులు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-సంగం

మండలంలోని పలు పంచాయతీల్లో ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేసి ఉన్న మరమ్మతులకు గురైన చేతిపంపులను బాగుచేసే దిక్కులేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వచ్చేది వేసవికాలం కావడంతో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. పశువులు, ఆవులు, గొర్రెలు, మేకలకు సైతం తాగునీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతామని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మండలంలో 20 పంచాయతీలు ఉన్నాయని, వాటిలో పలు పంచాయతీల్లో చేతిపంపులు పనిచేయడం లేదు. మండలంలోని మర్రిపాడు, వంగల్లు, జంగాల కండ్రిక, కోలగట్ల, పరమన, పెరమణా, శంకర వీరరాఘపురం, పడమటి పాలెం, సంగం గ్రామాలలో పనిచేయడం లేదు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వం ఇంటింటికి జలజీవన్ మిషన్ మోటారు పాడవటంతో రోజంతా నీటి సరఫరా లేకపోవడంతో ఎలాంటి సమయాలలో చేతిపంపులు ఉంటే నీటి సమస్యలు తలెత్తవని స్థానికులు చెబుతున్నారు.

చదువుకుంటూ..జాతీయ స్థాయికి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో పేదరికంలో పుట్టాడు సాయికిరణ్. ఉన్నత స్థాయిలో సాయికిరణ్ చదివిచేందుకు తల్లిదండ్రులు శ్రమిస్తున్నారు. కన్నవారి ఆశలు తెచ్చేలా చదువుకుంటూనే మార్షల్ ఆర్ట్సులో ప్రావీణ్యం సంపాదించారు. పోటీలలో సత్తా చాటి జాతీయస్థాయిలో గెలుపొందాడు. అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు స్తోమత లేక దేశ స్థాయికి పరిమిత౯మ య్యాడు. పట్టణంలోని కళాశాలలో చదువు కుంటూ ఆత్మకూర్‌కు చెందిన పి.సాయి కిరణ్ ఇతని తండ్రి తిరుపతయ్య ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. తల్లి వరలక్ష్మి సాధారణ గృహిణి. రెక్కల కష్టంతో కుటుంబాన్ని నడుపుతున్నారు. కుమారుడు ఉన్నత స్థితికి చేరుకోవాలని శ్రమిస్తు న్నారు. వారి కష్టాలకు తగినట్లుగా చదు వులో ప్రతిభ చూపి డిగ్రీ పూర్తి చేశాడు. ప్రస్తు తం ఎంబిఎ చదువు తున్నారు. చదువు కుంటూనే కరాటే కూడా నేర్చు కున్నాడు.

ఎక్కడ పోటీ జరిగిన వెళ్లి ప్రతిభ చూ పాడు. ఇటీవల మహా రాష్ట్ర నాం దేడులో నిర్వహించిన అఖిలభారత పెన్ కాక్ శిలాట్ ఛాంపియన్షిప్ పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొన్న ప్రథమ స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు జాతీయస్థాయిలో 55-60 కిలోల విభాగంలో స్వర్ణ పథకం సాధించిన ఘనత ప్రధానంగా ఆ యువకుడుకే దక్కింది. ఫెడరేషన్ కప్ అఖిల భారత జాతీయ పెన్ కాక్ శిలాట్ పోటీలలో రెండు స్వర్ణాలు. గెలుచుకున్నారు . మరో రెండు కాంస్య. పథకాలు సాధించారు. ఐదేళ్లుగా రాష్ట్ర పోటీల్లో వరుసగా స్వర్ణ పథకాలు లభించాయి. నగదు లేక జాతీయ స్థాయిలో రాణిం చడంతో అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

అవార్డు అందుకున్న పాత చిత్రం

భోజనం చేస్తున్న దృశ్యం

కందుకూరులో అన్నదానం

ప్రజాశక్తి-కందుకూరు

. చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.... ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వారి కళ్లల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో అను నిత్యం ఎంతో మంది పేద వారి ఆకలిని తీరుస్తున్న శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఉగాది పర్వదినం సందర్భంగా పాకల రంగారావు, నల్లమల్లి ప్రసాద్, పబ్బిశెట్టి వెంకటేశ్వర ప్రసాద్, శశిధర్ శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణం విప్పగుంట రోడ్డులో మార్కెట్ యార్డు గోడ పక్కన నివాసం ఉంటున్న ఊరి బయట సుందరయ్య నగర్ లోని పేద పిల్లలకు నూతన వస్త్రాలు, ఆహారం పంపిణీ చేశారు.కందుకూరు లోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రములు పంపిణీ,భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.గుంటూరు కేబిఆర్ అనాధ వృద్ధాశ్రమంలో పిల్లలకు,మధిర ఆదరణ అనాథ ఆశ్రమంలోని వారికి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలతో పాటు, ఆహారం పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా మనతోపాటు పేదవారు కూడా సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ళ కృష్ణ, మణికంత, నల్లమల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ప్రశాంతి రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి-విడవలూరు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విడవలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు బెజవాడ వంశీ రెడ్డి మంగళవారం కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి విడవలూరు అంకమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ఇంటి వద్దకు వెళ్లి శు భాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

యువత అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి

ప్రజాశక్తి-విడవలూరుయువతకు భవిత ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలిబిజెపి, జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి,ప్రశాంతి రెడ్డి విజయానికి యువత కషి చేయాలని కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు.పట్టణంలోనీ ప్రభుత్వ వైద్యశాల సమీపంలో కోవూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత రెడ్డి ముఖ్య అతిథిగా సాయితేజ రెడ్డి ఆధ్వర్యంలో యువత ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, అన్నదాత మణితో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా యువతకు అనేక వాగ్దానాలు చేసి,అధికారంలోకి వచ్చిన తరువాత వారికి ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ కాలెండర్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, ఒక్క సంవత్సరం కూడా జాబ్ కాలెండర్ ఇవ్వలేదన్నారు.ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి,దానిని కూడా అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తున్న నిరుద్యోగభృతిని కూడా ఎత్తి వేశారు. అదేవిధంగా కొత్త పరిశ్రమలు రాక పోగా ఉన్న పరిశ్రమలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని తెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

ప్రచారం చేస్తున్న దృశ్యం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

చంద్రబాబుకు మద్దతు ఇవ్వండి అంటూ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను కళ్ళకు కట్టేలా వివరిస్తూ... రాబోయే చంద్రన్న ప్రభుత్వంలో ప్రజలకు జరగబోయే మేలును విడమరిచి చెబుతూ.. ఎన్నికల ప్రచారంలో భర్తకు తోడుగా దూసుకుని పోతున్నారు. పట్టణంలోని నాల్గవ వార్డు ఆర్టీసీ బస్టాండ్ ఉత్తరం వైపు ప్రాంతంలో ఇంటూరి సౌజన్య ప్రచారం కొనసాగింది.తన భర్త, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ.. చిరునవ్వుతో, అంతకు మించిన కలుపుగోలుతనంతో స్థానికులను అభ్యర్థించారు.కార్యక్రమంలో పట్టణ వార్డు అధ్యక్షుడు మచ్చ మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు చుండూరి మాల్యాద్రి, పువ్వాడి రమేష్, ఆరికట్ల కష్ణ, పెట్లూరు సుబ్బారావు, నందికనుమల లక్ష్మణరావు, గుమ్మ శివ, డంకవరం మల్లికార్జున్, చల్లా మహేంద్ర, ఆత్మకూరి శేఖర్, అత్తింటి శివకష్ణ, చుంచు వేణు,సంగా పాండు రంగారావు, గుమ్మ వెంకటేశ్వర్లు, ముచ్చు రాజ్యలక్ష్మి, కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

కాకాణికి ఓటమి తప్పదు:సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

మంత్రి కాకాణికి ఓటమి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని వేదాయపాళెం కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తోటపల్లి గూడూరు మండలం, కోడూరు పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పాళేనికి చెందిన భూములను లీజుకిచ్చిన మత్స్యకారులు. ఆ భూములను అటవీశాఖవి గా ముద్రవేసి గుంతలు తెగ్గొట్టించి రొయ్యలను సముద్రం పాల్జేచేశారని తెలిపారు.రూ.కోటికిపైగా విలువైన రొయ్యలు, సాగు సామగ్రిని నష్టపోయిన బీసీ రైతులు, ఐదేళ్లుగా లీజు కోల్పోయిన మత్స్యకారులు కాకాణి ప్రోద్బలంతో చేసిన తప్పులను ఒప్పుకుని న్యాయస్థానం ముందు దోషులుగా నిలబడ్డ అటవీశాఖ అధికారులు మత్స్యకారులు, బీసీ నాయకులపై కక్షకట్టి ఆస్తులు విధ్వంసం చేయడంతో పాటు అక్రమ కేసులతో వేధించిన కాకాణి వేధించారన్నారు.టీడీపీలో చేరిన వారిలో పామంజి నరసింహ, కోడూరు ఏడుకొండలు, ఆవుల నాగేశ్వరరావు, పామంజి సుబ్బు, కొండూరు శ్రీరాములు, పామంజి వెంకటగోపాల్, వాలిమేటి భాస్కర్, మావిళ్ల బాలాజీ, పామంజి మాణిక్యం, పామంజి ఉదయ్, కొండూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కండువాలు కప్పుతున్న సోమిరెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-విడవలూరు

మాజీమంత్రి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొడవలూరు మండలం నుంచి అధిక సంఖ్యలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై త్వరలో జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరల గెలిపించాలని ఆశయంతో పలువురు వైసిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్:

"మహనీయులు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి స్థాపించిన త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎంతోమంది అనతి కాలంలోనే ఆయన అందించిన సిద్ధాంతం పట్ల ఆకర్షితులై, ఆయన మార్గంలో నడవడం అభినందనీయ మన్నారు.

దృశ్యం

మట్టిలో మాణిక్యం..!

ఆత్మకూరుకు చెందిన పేద విద్యార్థి సాయికిరణ్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారడు. పలువురు అభినందించారు.

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా పూర్వపు కలెక్టర్ కె.రాజు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పూర్వపు నెల్లూరు కలెక్టర్ కొప్పోలు రాజును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. మంగళవారం ఎఐసిసి జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ ప్రకటించారు. 1991కాలంలో కొప్పోలు రాజు నెల్లూరు కలెక్టర్‌గా పని చేశారు. అప్పట్లో నిర్వహించిన అక్షరాస్యత ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. ప్రతి పల్లెల్లో తిరిగి రాత్రుల బడులను పరిశీలించారు. అక్షరాస్యత ఉద్యమం నుంచి సారా వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైంది. సిపిఎం, టిడిపి, జనవిజ్ఞాన వేదిక, ఇతర ప్రజాసంఘాలు ఈ ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించాయి. అప్పట్లో కలెక్టర్‌గా ఉన్న రాజు ప్రజల పక్షాన నిలబడ్డారన్న పేరుంది. జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. నెల్లూరు పార్లమెంటు నుంచి డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పోటీ చేస్తారని అందరూ భావించారు. కలెక్టర్‌గా రాజుకున్న మంచి పేరుతో ఆయనను నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ రంగంలోకి దింపింది. సిపిఎం, సిపిఐ, అమ్‌ఆద్మి, విసికె ఈ పార్టీల మద్దతుతో ఇండియా ఫోరమ్ తరపున రాజు రంగంలోకి దిగుతున్నారు. ఈపరిణామాలతో నెల్లూరు పార్లమెంటులో త్రిముఖ పోటీ నెలకొంది. సిపిఎం, ప్రజా సంఘాల మద్దతుతో రాజుకు ప్రజలతో ఉన్న సంబంధాలు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది.

కొప్పుల రాజు,

చలివేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆహారపొట్లాలు పంపిణీ

కందుకూరు : కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ , వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా కందుకూరు పట్టణం ఊరి బయట ఉన్న పేద పిల్లలకు నూతన వస్త్రాలు, ఆహారం పంపిణీ చేశారు. ఆలిండియా వాసవి సత్ర సము దాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ క్రష్ణ జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నల్లమల్లి శ్రీనివాసులు, చీదెళ్ల మణికంఠ పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతి సంవత్సరం వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని మంచినీరు అందించే సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ వద్ద మండుతున్న ఎండలను సేద తీర్చే విధంగా అందరికి మజ్జిగ అందజేశారు. బంధు మిత్రులు, స్థానికులు హాజరయ్యారు.

ఆర్‌టిసి బస్టాండ్‌లో..

ఆర్‌టిసి బస్టాండ్‌లో కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1973 -74 10వ తరగతి ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత చల్లటి మంచినీటి కేంద్రాన్నిఉగాది పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేశారు.ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడారు. అసోసియేషన్ నిర్వాహకులు మంచిరాజు మురళీమోహన్, ఎస్.కె సందానీ భాష, ముచ్చెలి ఉమా మహేశ్వరరావు ఉన్నారు.

విస్తృతంగా ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -వెంకటాచలం

మండలంలోని తిరుమలమ్మపాళెంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శతిరెడ్డి విస్తత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ఒక చేత్తో రూ.10 ఇచ్చి, మరో చేత్తో రూ.100 లాగేసుకుంటోందని ఆమె ప్రజలకు వివరించాఉ. నిత్యావసర వస్తువుల ధరల నుంచి కరెంట్ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు మొత్తం పెంచేశారని దుయ్యబట్టారు. మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో మంగళవారం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలపై రాజగోపాల్ రెడ్డి ఆరాతీశారు. గిరిజనుల సమస్యలను తెలుసుకుని చలించిపోయిన రాజగోపాల్ రెడ్డి, టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గిరిజనులంటే ప్రత్యేక అభిమానమని, వారికి ఏ లోటూ రాకుండా చూసుకుంటామని తెలిపారు. పూండ్ల సోదరుల ఆధ్వర్యంలో అక్కంపేట పంచాయతీ పరిధిలోని 25 గిరిజన కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానం పలికారు.

ప్రచారం నిర్వహిస్తున్న సోమిరెడ్డి కోడలు శృతిని సన్మానిస్తున్న ప్రజలు

నేడు గుమ్మళ్లదిబ్బలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -విడవలూరు : నేడు వైసిపి అభ్యర్థులు విజయ్ సాయి రెడ్డి సతీమణి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనయులు గుమ్మల దిబ్బ గ్రామంలో ప్రచారం చేస్తారని వైసిపి నాయకులు తెలిపారు. ఉదయం 7:30 గంటలకు కోవూరు గుమ్మల్ల దిబ్బ నందు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి సతీమణి వేణుంబాక సునందరెడ్డి, వారి కుమార్తె నిహారెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తారన్నారు. జయప్రదం చేయాలని కోరారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న ఇంటూరి

'ఇంటూరి'కి స్వాగతం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాళ్లపాడు ఎడమ కాలువ పనులను పూర్తి చేస్తామని కందుకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వలేటివా రిపాలెం మండలంలోని నలదలపూరు, కలవళ్ల గ్రామాల్లో ఆయన సోమ వారం ఇంటింటి ప్రాచంర చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అత్తోట రమేష్, స్వర్ణ చిన్న నాంచారయ్య, నాయకులు ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికష్ణ, జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి డేగల దొరస్వామి నాయుడు, నవూలూరి కష్ణయ్య ఉన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -బిట్రగుంట

దగదర్తి మండలం, ఊచగుంటపాలెం పంచాయతీ, ఏనుమీద ప్రాంతంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వీరితోపాటు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని, నారా చంద్రబాబు నాయుడు గారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని స్థానికులకు కరపత్రాలు పంచుతూ కోరారు.

కావలి రూరల్ మండలం, సర్వాయపాలెం మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం రాత్రి కావలి రూరల్ మండలం సర్వాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు టిడిపి కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.